క్లుప్తంగా

ఏఎంసీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శిగా జీవన్



జనగామ: జనగామ వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శిగా జీవన్‌ను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. పరకాల మార్కెట్ కార్యదర్శిగా పని చేస్తున్న జీవన్‌ను ఇక్కడికి బదిలీ చేస్తూ పూర్తి స్థాయి బాధ్యతలను అప్పగించారు. ఏఎంసీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శిగా జీవన్ బాధ్యతలను తీసుకున్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



చిల్పూరు: పల్లగుట్ట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కోల సాయిప్రియ షూటింగ్ బాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం పెనుమాటి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ఆగస్టులో బీహార్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో సాయిప్రియ పాల్గొంటుందన్నారు. జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి అన్నెపు కుమార్, జిల్లా అధ్యక్షుడు ఇనుగాల యుగేందర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ దేవ్ సింగ్ సాయిప్రియను అభినందించారు.

పరామర్శ



జనగామ: ప్రమాదవశాత్తు జారిపడి చికిత్స పొంది మొయినాబాద్‌లోని తన ఫాంహౌజ్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట సీపీసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, పూర్మ ఆగంరెడ్డి, కాశిట్టి ఉపేందర్,పాల లక్ష్మీనారాయణ, దాసరి శ్రీకాంత్, బి.రాకేష్ కృష్ణన్, అందె నానిబాబు, రంగు శివశంకర్, తాటికొండ సదానందం ఉన్నారు.

శానిటేషన్ పనులు

జనగామ: పట్టణంలోని 3వ వార్డులో పురపాలిక అధికారులు శానిటేషన్ నిర్వహణ పనులు మొదలు పెట్టారు. మున్సిపల్ అధికారి పులిశేఖర్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ పగిడిపాటి సుగుణాకర్‌రాజు పర్యవేక్షణలో డ్రెయినేజీల క్లీనింగ్, చెత్త తొలగింపు ప్రక్రియను ప్రారంభించారు. కాలనీలో వందశాతం స్వచ్ఛత నెలకొనే వరకు అధికారులు దగ్గరుండి పనులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

పంచాయతీ కార్యదర్శిపై కర్రతో దాడికి యత్నం

తరిగొప్పుల: తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలేదని ఓ వ్యక్తి పంచాయతీ కార్యదర్శిపై కర్రతో దాడికి ప్రయత్నించిన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. మండలంలోని వాచ్యావెంకట్‌తండాకు చెందిన లావుడ్య రమేశ్ అనే వ్యక్తికి స్లాబ్ ఇల్లు ఉన్నప్పటికీ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పంచాయతీ కార్యదర్శిపై పదేపదే ఒత్తిడి చేస్తున్నాడని తెలిపారు. కాగా, సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి భూక్య లింగం గ్రామస్తులతో మాట్లాడుతుండగా రమేశ్ వెనుక నుంచి కర్రతో పంచాయతీ కార్యదర్శిపై దాడిచేయడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో గ్రామస్తులు అడ్డుకోవడంతో బానోత్ బాలు, బానోత్ సుమన్‌లకు గాయాలయ్యాయి. ఇట్టి విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్ రమేశ్‌పై ఫిర్యాదు చేసినట్లు లింగం తెలిపారు.

జీపీ కార్మికుల పేర్లను ఆన్‌లైన్ చేయాలి

జనగామ రూరల్: గ్రామపంచాయతీ కార్మికుల పేర్లను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు అన్నారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్-వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో డీపీఓ ఎన్.స్వరూపకు వినతి పత్రం అందజేశారు. జగన్నాథం, సాగర్, వేణు, పెద్దులు, కుమారస్వామి, యాకయ్య, జి.కుమారస్వామి, కె.వెంకటయ్య, అంజమ్మ రాధిక, భారత్ బాబు, యాకుబ్ పాల్గొన్నారు.

డీఎంహెచ్ఓకు సమ్మె నోటీసు అందజేత

జనగామ రూరల్: ఈనెల 9వ తేదీన హైదరాబాద్‌లో తలపెట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా ఏఐటీయూసీ ఆకుల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు సోమవారం డీఎంహెచ్ఓ మల్లికార్జున్‌రావుకు సమ్మె నోటీస్‌ను అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు సీహెచ్. రాజారెడ్డి, జ్యోతి, గణేష్, మల్లేశం, అంజి, కవిత పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే కడియం శ్రీహరి



కల్యాణలక్ష్మి చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పక్షపాతియని, రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్థానిక రైతువేదికలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఆడబిడ్డల పెళ్లికి రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక చేయూత కల్యాణలక్ష్మి పథకమన్నారు. నియోజకవర్గంలో ఒక్క స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోనే ఇప్పటివరకు 2,721 మంది లబ్ధిదారులకు రూ.23.71 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ డీఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, నాయకులు బెలిదె వెంకన్న, సీహెచ్.నరేందర్‌రెడ్డి, అంబటి కిషన్‌రాజ్, ఇనుగాల వెంకటేశ్వర్‌రెడ్డి, గట్టు కోటి, దుంపల పద్మారెడ్డి, మంతెన ఇంద్రారెడ్డి, నాగరబోయిన శ్రీరాములు, చింత ఎల్లయ్య, బూర్ల శంకర్, తోట సత్యం, మంద రాజు, పులి యాకయ్య, జీడి రమేష్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి



దాతను సన్మానిస్తున్న డీఈఓ భోజన్న

● డీఈఓ భోజన్న

బచ్చన్నపేట: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి భోజన్న అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పూర్వ విద్యార్థి హరిచరణ్‌రాజు తన తండ్రి జ్ఞాపకార్థం రూ. 2.50 లక్షల వ్యయంతో నిర్మించిన వేదికను ప్రారంభించారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన, మెరుగైన విద్యాబోధన ఉంటుందన్నారు. చదువుకున్న పాఠశాలను మరువకుండా పూర్వ విద్యార్థి హరిచరణ్‌రాజు వేదికను నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఇర్రి వెంకట్‌రెడ్డి, హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పృధ్వీరాజ్, నర్సింహారెడ్డి, నిర్మల, జీవనకుమారి, పద్మజ, విజయలక్ష్మి, పూర్వ విద్యార్థులు గోవర్ధన్‌రెడ్డి, మురళి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వికసించిన బ్రహ్మకమలం



బ్రహ్మకమలం పువ్వు

పట్టణంలోని గీతానగర్‌కు చెందిన మాదారపు రాజు, లక్ష్మి దంపతుల స్వగృహంలో సోమవారం రాత్రి దేవుని స్వరూపంగా భావించే బ్రహ్మకమలం విరబూసింది. హిమాలయ పర్వతాల్లో కనిపించే ఈ పువ్వు, మన రాష్ట్రంలో అరుదుగా కనిపిస్తుంది. రాత్రిపూట వికసించే బ్రహ్మకమలం అద్భుతమైన సువాసన కలిగి ఉంటుంది. బ్రహ్మకమలం చెట్టు సమీపంలో దంపతులతో పాటు చుట్టుపక్కల కుటుంబాలు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. -జనగామ

ఉద్యోగులకు 13శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలి



మాట్లాడుతున్న రంజిత్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 13 శాతం హెచ్ఆర్ఏ మంజూరు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్ అన్నారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల రాజు, ప్రధాన కార్యదర్శి ముడిదె రాము, యం.పూర్ణచందర్, తాడూరి సుధాకర్, ఖాదర్‌పాషా, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పథకం వెంటనే ప్రకటించాలి

పాలకుర్తి టౌన్: ఉద్యోగుల ఆరోగ్య పథకం వెంటనే ప్రకటించాలిని, పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదులో భాగంగా వివిధ పాఠశాలలను సందర్శించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు వీరమళ్ల బాబాయ్య, ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, నీలకంఠం పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను అందుబాటులోకి తేవాలి

జనగామ రూరల్: పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేసి వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ కోరారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంజయ్ నగర్ 53/1 సర్వే నంబర్ భూమిలో నిర్మిస్తున్న సమీకృత ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను సోమవారం సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో అహల్య, శేఖర్, గోపి, మల్లయ్య, లలిత, శ్రావణ్, శ్రీకాంత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పూర్వ వైభవానికి పాటుపడాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుందర్‌రామిరెడ్డి

● బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పీఎస్ఆర్

దేవరుప్పుల: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ బీఆర్ఎస్ పార్టీ పూర్వవైభవం కోసం నాయకులు, కార్యకర్తలు పాటుపపడాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి (పీఎస్ఆర్) పిలుపునిచ్చారు. సోమవారం కడవెండిలో దొడ్డి కొమురయ్య స్మారక భవనంలో బీఆర్ఎస్ సమావేశానికి గ్రామ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్ అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే జీతం ఎక్కడ అభివృద్ధి కోసం ఖర్చు పెట్టారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి దయాకర్‌రావు హయాంలో చేపట్టిన అభివృద్ధే తప్పా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలకే సరిపోతుందని విమర్శించారు. మండల ఇన్‌చార్జ్ గాంధీనాయక్, బీఆర్ఎస్ గ్రామ ఇన్‌చార్జ్ బస్వ మల్లేషం, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్‌సింగ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, జోగు సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం



హెచ్ఎంకు విరాళం అందజేస్తున్న దాతలు

రఘునాథపల్లి: ఖిలాషాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో ఇటీవల హెచ్‌ఎం పాఠశాల ముందు నో అడ్మిషన్ బోర్డు ఏర్పాటు చేశారు. విషయాన్ని మాధ్యమాల ద్వారా తెలుసుకున్న హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్ వేర్ ఎలిగేటి వేణు పాఠశాల అభివృద్ధి కోసం సోమవారం రూ. 10 వేల విరాళాన్ని హెచ్‌ఎం యాదవరెడ్డికి అందజేశారు. దీంతో పాటు మంగళిబండతండా పాఠశాలకు రంగులు వేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకోవాలి

● జిల్లా వ్యవసాయాధికారి రామారావునాయక్



ఇంకుడుగుంతను పరిశీలిస్తున్న డీఏఓ

పాలకుర్తి: ప్రతీ రైతు వ్యవసాయ క్షేత్రంలో ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి రామారావు నాయక్ అన్నారు. సోమవారం పాలకుర్తి మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి ఇంకుడు గుంతల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ప్రతి రైతు మీటరు వెడల్పు, లోతు, అడుగు భాగంలో రాళ్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. భూగర్భ జలాలు పెంచేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శరత్ చంద్ర, వెంకటేశ్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న రమేశ్

జనగామ రూరల్: ఈనెల 23వ తేదీన పాలకుర్తిలో జరిగే తెలంగాణ మత్స్యకారుల, మత్స్య కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేశ్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యుడు వడపల్లి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడారు. సమావేశంలో కూరాకుల శ్రీను, దండు కుమార్, గడ్డం ప్రసాద్, కిషన్ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న విజేందర్, తదితరులు

తరిగొప్పుల: కార్మికులను కట్టుబానిసలుగా చేసే విధంగా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేసి కార్మిక చట్టాలను యథావిధంగా కొనసాగించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈనెల 9వ తేదీన జరిగే సమ్మె కరపత్రాలు, బుక్‌లెట్లను సోమవారం మండలకేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం హమాలీ సంఘం నాయకులు పాండ్యాల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విజేందర్ మాట్లాడుతూ కార్మికుల పనిగంటలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 282 ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పాండ్యాల అంజయ్య, చింతల బుచ్చయ్య, మల్లేషం, నర్సయ్య, కత్తి మోహన్, రాజబోయిన శ్రీను, కూకట్ల కిష్టయ్య, మత్రిరవి, మహేందర్, ప్రశాంత్, బాలరాజు, కరుణాకర్, పోషయ్య, రాకేష్, అశోక్, ఉప్పలయ్య, ఎల్లస్వామి పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణకు మొక్కలు నాటాలి



మొక్క నాటుతున్న సీఐ, ఎస్సై

స్టేషన్‌ఘన్‌పూర్: పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యతగా గుర్తిస్తూ విరివిగా మొక్కలను నాటాలని స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ జి.వేణు, మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో సోమవారం వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో, ప్రభుత్వ ఆసుపత్రిలో, పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ముఖ్య అతిథులుగా హాజరైన సీఐ, ఎంఈఓ మాట్లాడుతూ వాతావరణ కాలుష్య నివారణకు, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు చెట్లను పెంచడమే సరైన మార్గమన్నారు. ప్రతీ ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలను నాటి వాటి సంరక్షణకు పాటుపడాలని సూచించారు. పాఠశాల విద్యార్థులతో సామాజిక బాధ్యతగా మొక్కలను నాటించిన పాఠశాల యాజమాన్యాన్ని వారు అభినందించారు. ఎస్సై వినయ్‌కుమార్, పాఠశాల డైరెక్టర్ స్వప్న, ప్రిన్సిపాల్ రాజు, రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



జనగామ రూరల్: జెండా ఆవిష్కరణలో నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్: వేడుకల్లో నాయకులు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్‌చేసి ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించారు. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

జనగామ రూరల్: జూలై 9వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో సాంబరాజు యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాపర్తి రాజు, అహల్య, గోపి, ప్రకాష్ బి. చందు నాయక్, కొడపాక యాకయ్య ఎండి అజారుద్దీన్ పల్లెర్ల లలిత, కరుణాకర్, దేవదానం పాల్గొన్నారు

జీఓ 282 ప్రతుల దహనం

జనగామ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారీ పారిశ్రామిక అధిపతులకు అనుగుణంగా కార్మికులను శ్రమదోపిడి చేసేందుకు 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ తీసుకొచ్చిన 282 జీఓను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ, ప్రజా సంఘాల జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జీఓ ప్రతులను జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ వద్ద దహనం చేశారు. రాపర్తి రాజు, సుంచు విజేందర్, అహల్య పాల్గొన్నారు.

ప్రతీ తండాలో సేవాలాల్ సేన విస్తరణ

రఘునాథపల్లి: ప్రతీ తండాలో సేవాలాల్ సేన విస్తరణ కోసం నూతన గ్రామ స్థాయి కమిటీలను వేయడం జరుగుతుందని జిల్లా సేవాలాల్ సేన ప్రధాన కార్యదర్శి ధరావత్ రమేష్‌నాయక్ అన్నారు. మేకలగట్టు జీపీ తండాలో సోమవారం నూతన గ్రామ స్థాయి కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా భూక్య కుమార్, సంపత్, శేఖర్, దర్జి, మంతు, దేవేందర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ప్రవీణ్, రవి, వెంకటేష్, గణేష్, సంపత్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలి

చిల్పూరు: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్నపెండ్యాల గ్రామంలో సోమవారం సమస్యలపై సందర్శనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు రానివారి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులకు కాకుండా అనర్హులైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే నిళ్లు మంజూరు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, లింగం, పవన్, శివకుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అంగన్‌వాడీలో ఇంకుడు గుంత నిర్మాణం

నర్మెట: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఇంకుడు గుంతను నిర్మించినట్లు టీచర్ కుంటి రాంబాయి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాల మేరకు ఇంకుడు గుంతలను తవ్వించామని చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రజిత, కృష్ణవేణి, నాగమణి, శాంత, హిమబిందు, నాగమ్మ, ఉమ, నీరజ, రజిత, విజకుమారి పలువురు పాల్గొన్నారు.

ఉత్తములుగా రాణించాలి

బచ్చన్నపేట: విద్యార్థులు మంచిగా చదువుకుని ఉత్తములుగా రాణించాలని అప్పుడే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పర్శరాములు అన్నారు. సోమవారం కొడవటూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుమారుడు రఘుకు ఉద్యోగం వచ్చిన సందర్భంగా మొదటి నెల జీతంతో బుక్కులను విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దాత రఘు, హెచ్‌ఎం రాజశ్రీ, ఉపాధ్యాయులు మామిండ్ల అంజయ్య, శ్రీనివాస్, రమేష్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన పింఛన్లు ఇవ్వాలి

బచ్చన్నపేట: దివ్యాంగులకు పెంచిన పింఛన్లను ఇవ్వాలని వికలాంగుల ఎన్‌పీఆర్‌టీ సంఘం జిల్లా అధ్యక్షుడు పాముకుంట చందు కోరారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ రామానుజాచారికి వినతి పత్రాన్ని అందజేశారు. బిట్ల గణేష్, మహిళా అధ్యక్షురాలు మామిడాల రాజేశ్వరి, వెంకటమ్మ, మహేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పాలకుర్తి టౌన్: బ్యాండ్ వాయిద్య కళాకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుమ్మడిరాజు నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో పంచగూళ్ల వద్ద ఈనెల 16న హనుమకొండలోని సిటిజన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే బ్యాండ్ వాయిద్య కళాకారుల రాష్ట్ర సదస్సు వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్షుడు ఎండీ బషీర్, కార్యదర్శి చిట్యాల అనిల్, యాకుబ్, ఎండీ కాసీం, బుచ్చయ్య, సిహెచ్ సోమయ్య, మాసిక్, ఎండీ నాజర్ పాల్గొనారు.

ఆర్థికసాయం

జఫర్‌గఢ్: కూనూర్ గ్రామానికి చెందిన ఇల్లందుల నర్సయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు పార్టీ కార్యకర్తలతో కలసి బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు.

వానలు కురవాలని గంగలింగ పూజలు

చిల్పూరు: ఫత్తేపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బండలగట్టు శివగిరి శివగంగపార్వతి ఆలయంలో సోమవారం వానలు సకాలంలో కురవాలని భక్తులు పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాత, అర్చకుడు వేల్పుల లక్ష్మీగట్టయ్య వేద మంత్రాల నడుమ గంగలింగ పూజల్లో పాల్గొన్నారు.

అర్హులు రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకోండి

కొడకండ్ల: అర్హులైన నిరుపేదలందరికి రేషన్‌కార్డులు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఇందుకనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరూ రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకుని పొందాలని కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేషన్‌కార్డు లేని వారు కుటుంబసభ్యుల ఆధార్‌కార్డులతో మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

నర్మెట: ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అన్ని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తూ, నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్‌ను వేయిస్తూ క్లోరినేషన్ పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతతోనే ఈగలు, దోమల బెడదను నివారించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

జఫర్‌గఢ్: ఇందిరమ్మ పథకం ద్వారా చేపడుతున్న ఇళ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులు వేగంగా పూర్తిచేయాలని మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్ అన్నారు. తిమ్మంపేట గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇంటి నిర్మాణ పనులను బేబి సోమవారం ప్రారంభించారు.

నోట్ పుస్తకాల పంపిణీ

తరిగొప్పుల: భారత సేవా సంఘం సహకారంతో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం నోట్ పంపిణీ చేశారు. ముఖ్యఅతిథులుగా ఎంపీడీఓ ఆలేటి దేవేందర్‌రెడ్డి, డీటీ మందాడపు రామారావు పాల్గొని నోట్‌బుక్‌లను అందజేశారు. భారత సేవాశ్రమ సంఘం ప్రతినిధి మునీశ్వరానందస్వామి ఇంతటి మహత్తర కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు.

నిబద్ధతతో పనిచేయాలి

పాలకుర్తి టౌన్: గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు నిబద్ధతో పని చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాయపర్తి మండల ఎంపీటీసీ క్లస్టర్, గ్రామ కోర్డినేటర్ల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఝాన్సీరెడ్డి మాట్లాడారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు.

జీపీ కార్యదర్శులపై దాడులు తగవు

దేవరుప్పుల: ప్రస్తుతం గ్రామాలకు పాలకమండలిలు లేకపోగా అన్నీ తామై విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్యదర్శులపై దాడులు తగవని పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పాండు, అనిల్‌నాయక్ అన్నారు. సోమవారం జిల్లాలోని తరిగొప్పుల మండలం వాచ్య తండా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ కార్యదర్శి భూక్య లింగంపై దాడి చేసిన చర్యను వారు తీవ్రంగా ఖండించారు.

బీఆర్ఎస్‌తోనే పల్లెల్లో అభివృద్ధి

దేవరుప్పుల: బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే పల్లెలు సమగ్రాభివృద్ధి చెందాయని బీఆర్ఎస్ మండల నాయకుడు ఏల సోమసుందర్ అన్నారు. సోమవారం గొల్లపల్లిలో కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఉపసర్పంచ్ తీగల యాకన్న, నాయకుడు తండ నరేష్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు.

గుండెపోటుతో భర్త.. మనస్తాపంతో కొడుకు మృతి

● కొడుక్కు తలకొరివి పెట్టిన తల్లి
● కుటుంబ కలహాలతో అనాథగా పసిపిల్ల



కొడుకుకు కుండ పట్టిన తల్లి



శ్రవణ్ (ఫైల్)

దేవరుప్పుల : నాలుగేళ్ల కిందట గుండెపోటుతో భర్త.. నేడు కుటుంబ కలహాలతో కొడుకు ఆత్మహత్యతో తల్లి తలకొరివి పెట్టగా ఓ పసిపిల్ల అనాథగా మారిన విషాదకర సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాళ్లోక్తే.. మండల కేంద్రంలోని నిరుపేద గీతకార్మికుడు కారుపోతుల శ్రీను నాలుగేళ్ల కిందట గుండెపోటుతో దుర్మరణం చెందాడు. దీంతో భార్య నర్సమ్మ కొడుకు శ్రవణ్‌కు ఎట్టకేలకు వివాహం చేయగా ఓ కూతురు జన్మించింది. బైక్ మెకానిక్‌గా పనిచేసే శ్రవణ్ ఆర్థిక పరిస్థితులతో కుటుంబంలో కలహాలు నెలకొన్నాయి. దీంతో భార్య నాలుగు నెలల నుంచి రాకపోగా కూతురును విడిచిపెటడంతో నాయనమ్మ నర్సమ్మ కూలీనాలి పనిచేస్తూ ఆలనాపాలనా చూస్తోంది. దీంతో తీవ్ర మనస్తాపం పొందుతున్న శ్రవణ్ ఆదివారం సాయంత్రం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషయమై తల్లి ఫిర్యాదు మేరకు ఎస్సై ఊర సృజన్‌కుమార్ కేసు నమోదు చేసుకున్నారు. కొడుకుతో కొరవి పెట్టించుకోవాల్సిన తల్లి అన్నీ తానై అంత్యక్రియలు నిర్వహించడం గ్రామస్తులను కలిచివేసింది. ఏదీ ఏమైనా అన్ని సమస్యలకు ఆర్థిక మూలాలే కారణం కాగా రెండేళ్ల నిండని ఆ పసికందుకు తల్లిదండ్రుల లోటు ఎవరూ తీర్చలేరని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కె. మల్లేశ్ (S.R) : 9849921793 (జనగామ)
ఎన్. అనిల్ (S.R) : 9949363827 (పాలకుర్తి)
ఎల్. అనిల్ (S.R) : 8074977328 (స్టే॥ ఘన్‌పూర్)